keratam.in www.digital.keratam.in

# కెరటం

బుధవారం, 04 జనవరి 2023 పేజీలు 08



## సమాజంపై బాధ్యతగా..

- ప్లాస్టిక్ రహిత శబరిమలకు కొల్లు పద్మ తనయుడు తన వంతు కృషి
- అయ్యప్ప మాలదారులకు ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలపై అవగాహన
- ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలు పంచుతూ.. భక్తులకు చైతన్యం
- సేవ చేయాలన్న ఆలోచన ఉంటే ఎక్కడైనా చేయవచ్చని చాటిన కొల్లు సంతోష్

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

కోట్లాది మంది అయ్యప్ప స్వాములు నడయాడే పుణ్యక్షేత్రమిది... కోరిన కోర్కెలు తీర్చే ఆ అయ్యప్పను దర్శించుకునేందుకు తరలివచ్చే భక్తజనంతో కిక్కిరిసిపోయే ప్రాంతమది. దేశ నలుమూలల నుంచి ఎంతో నియమనిష్టలతో నెలరోజులకు పైగా అయ్యప్పను ఆరాధించి తన ముడుపును సర్పించేం దుకు స్వాములందరూ శబరిమల వస్తుంటారు. ఇక్కడికి వచ్చే భక్తులు ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా ఉంటేందుకు మన తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యువకుడు తనదైన శైలిలో స్వాములకు అవగాహన కల్పిస్తూ... సమాజంపై తనకున్న బాధ్యతను చాటుకున్నారు. ఇంతకీ ఆయనెవరో కాదు సావిత్రి భాయి పూలే అవార్డు గ్రహీత, ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ తనయుడు కొల్లు సంతోష్. ఇందుకు సంబంధంచి వివరాల్లోకి వెళ్తే...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీకి చెందిన సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ తనయుడు కొల్లు సంతోష్ కుమార్ స్వామి అయ్యప్ప మాల ధరించి ఇరుముడి సమర్పించేందుకు శబరిమల వెళ్లారు. అక్కడికి వచ్చే స్వాములకు పుణ్యం పూంగావనం ( ప్లాస్టిక్ రహిత శబరిమల) కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంచుతూ తనదైన శైలిలో అవగాహన కల్పించారు. మానవసేవే మాధవసేవ అని, ఉన్న ఊర్లోనే కాదు ఎక్కడనుండి అయినా సేవ చేయొచ్చు అని కొల్లు పద్మ గారి తనయుడు కొల్లు సంతోష్ నిరూపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేరళ పోలీస్ ఆఫీసర్ రాజీవ్, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచయతీలను
# బతకనివ్వండి

- సర్పంచ్ లను శక్తి హీనులుగా చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- ప్రజల ముందు చేతగానివారిలా నిలబెడుతున్న ప్రభుత్వం వైఖరి నశించాలి
- ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులను వెంటనే విడుదల చెయ్యాలి
- సర్పంచులు ఆత్మ గౌరవ పోరాటానికి సిద్ధం కావాలి
- సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపందా చర్ల మండల కమిటీ డిమాండ్




**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

గ్రామ పంచయతీలను బతకనివ్వాలని, సర్పంచ్ లను శక్తి హీనులుగా చేసి ప్రజల ముందు చేతగానివారిలా నిలబెడుతున్న ప్రభుత్వం వైఖరి నశించాలని, ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులను వెంటనే విడుదల చెయ్యాలని, లేనిపక్షంలో సర్పంచులు ఆత్మ గౌరవ పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపందా చర్ల మండల కమిటీ డిమాండ్ చేసింది. చర్ల మండలం లోని సుందరయ్య కాలనీ గ్రామంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో గ్రామ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని పునాదులు వేయాల్సిన స్థానిక సంస్థలను,వాటి పాలనను కేంద్ర,రాష్ట్ర పాలకులు ధ్వంసం చేస్తున్నారని. నిధుల లేమితో, విధుల కొరతతో అసలే సతమతమవుతున్నా గ్రామ పంచాయితీలను మూలిగే నక్కపై తాటపండు పడ్డట్లుగా, గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందని అన్నారు. కనీసం సర్పంచ్ లకు తెలియకుండా ప్రభుత్వం దొడ్డి దారుల్లో తరలించిందని మండి పడ్డారు. నేరుగా పంచాయతీ ఖాతాల్లో పడ్డ ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మల్లించిన తీరు అన్యాయ మైనది ఆవేదన వ్యక్తం చేశారు. అసలే గ్రామ పంచాయతీలు వీధి దీపాలు వేయలేని,శానిటరీ కాలు వలు తీయలేని దీనావస్థలో వున్నాయని వచ్చే కొద్ది కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్ళించడం గ్రామ పంచాయతీలను మరింత ఉత్సవ విగ్రహాలుగా మార్చడమే అవుతుందని అన్నారు .సర్పంచులను శక్తి లేకుండా చేసి ప్రజల ముందు అవమానించడం ఎంతవరకు న్యాయమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే కొందరు సర్పంచ్‌లు అప్పులు పాలయ్యారని కొందరు బరించలేని స్థితిలో రాజీనామాలు చేస్తున్నారని. ఈ పరిస్థితికి పంచాయతీ రాజ్ వ్యవస్థ,ప్రభుత్వం సిగ్గుపడాలి అని విమర్శించారు. ప్రజల ముందు చేతగానివారుగా నిలబడాల్సిన అవసరం సర్పంచులకు లేదని సర్పంచ్ లు ప్రజలముందు తలెత్తుకు నిలబడాలంటే పోరాడటం తప్ప మరో మార్గం లేదని అన్నారు %తీం% ప్రభుత్వ0 సర్పంచులు పట్ల వ్యవహ రిస్తున్న తీరుని నిరసిస్తూ నిధుల విడుద లకు సర్పంచులు ఆత్మగౌరవ పోరాటా నికి సిద్ధం కావాలని ఆపోరాటనికి ప్రజా పంథ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీలకు ఇచ్చిన నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## నేనున్నాను..

- వరంగల్ డిక్లరేషన్ గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్న పొట్ల
- దందాలు చందాలు లేని పాలన కావాలంటే ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్న పొట్ల
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ పాలనపై తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు
- ప్రజా పాలన కావాలంటే కాంగ్రెస్ పాలన రావాలి అంటున్న ప్రజలు

2

## చిరువ్యాపారుల రోడ్డుపాలు

- కమీషనర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి
- ప్రత్యామ్నాయం చూపకుండా అర్ధరాత్రి కూల్చివేతలేంటి..?
- జరిగిన నష్టానికి మున్సిపల్ శాఖ బాధ్యత వహించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసకె.సాబీర్ పాషా



3

# నేనున్నాను..

## పొట్ల ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్

- వరంగల్ డిక్లరేషన్ గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్న పొట్ల
- దందాలు చందాలు లేని పాలన కావాలంటే ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్న పొట్ల
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ పాలనపై తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు
- ప్రజా పాలన కావాలంటే కాంగ్రెస్ పాలన రావాలి అంటున్న ప్రజలు

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం మున్సిపాలిటీలో గడపగడపకు కాంగ్రెస్ అనే పేరుతో పొట్ల గారు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డ్‌లో ప్రజల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరితో మమేకమై వారు చెప్తున్న సమస్యలను వింటూ ఎలాంటి పాలన అందిస్తే వారి సమస్యలు తొలగుతాయని అనే ఉద్దేశంతో ఈ యాత్ర ప్రారంభమైందని తెలియజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు పొట్ల నాగేశ్వరరావు గారు అంతే కాకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నియంతృత్వ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరగకోడుతున్నాయని తెలిపారు. చందాలు దందాలు లేని పాలన కావాలంటే ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరీ, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టిపిసిసి సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు,జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ గౌస్,జిల్లా ఓబిసి నాయకులు అల్లాడి నరసింహారావు,చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి,జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, సాయి ప్రకాష్, రుక్సానా, ఎస్.కె యాకూబ్, అవిద, సాయి, షరీఫ్, అల్లి విల్సన్, తదితరులు పాల్గొన్నారు.










## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జున్ రావు**

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

దేశ తొలిమహిళ ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్త సావిత్రిబాయి గారి 192వ జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జున్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత బేధాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిభాయి భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు.స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల్ అనే సంఘాన్ని స్థాపించారని నేటి యువత ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెనిగారపు నిరంజన్ కుమార్,గుడివాడ రాజేందర్,ఆకుతోట పవన్ కళ్యాణ్,పగవాల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మృతులకు సిపిఐ ఘన నివాళి

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అన్నా, చెల్లెలు నీరజ్, నిహారికకు సిపిఐ కార్యదర్శి ఎస్.సాబీర్ పాషా మంగళవారం ఘననివాళులర్పించారు. మృతదేహాలపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. చుంచుపల్లి మండలం, ఎన్ కె.నగర్ గ్రామపంచాయతీ, బాబూక్యాంపు ఏరియాకు చెందిన అన్నా చెల్లెల్లు మైలారం క్రాస్ రోడ్డు, పాల్వంచ రోడ్డులో రోడ్డుప్రమాదానికి గురై మృతిచెందారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువతి, యువకులు అకాలంగా మృతిచెందడి బాదాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల రోడ్డుపాలు

- స్టే అర్డరును దిక్కరించిన కమిషనర్
- కమీషనర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి
- ప్రత్యామ్నాయం చూపకుండా అర్ధరాత్రి కూల్చివేతలేంటి..?
- జరిగిన నష్టానికి మున్సిపల్ శాఖ భాద్యత వహించాలి
- పేద వ్యాపారులకు న్యాయం జరిగే వరకు సిపిఐ అండగా ఉంటుంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసకె.సాబీర్ పాషా
- కూల్చివేతలపై సిపిఐ నిరసన గళం
- సిపిఐ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ ప్రదర్శన
- మున్సిపల్ కార్యాలయం ముట్టడి ధర్నా
- కమీషనర్ను అరెస్టు చేయాలని రోడ్డుపై బైటాయించి రాస్తారోకో
- కొత్తగూడెంలో ఉద్రిక్తత



**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా అర్ధరాత్రి వేల కూరగాయల వ్యాపార సముదాయాలను కూల్చివేసి పేద వ్యాపారులను రోడ్డుపాలు చేసిన కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ వ్యాపార సముదాయాల నిర్మాణం పేరుతో మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో సిబ్బంది మంగళవారం తెల్లవారుజామున కొత్తగూడెం పట్టణంలోని కూరగాయల వ్యాపార సముదాయాలను కూల్చివేశారు. ఈ చర్యలను ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మార్కెట్ నుంచి మున్సిపల్



కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి కార్యాలయం ప్రధాన ద్వారా ఎదుట బైటాయించి ధర్నా చేపట్టారు. కమీషనర్ చర్యలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, కమీషనర్ సమాదానం చెప్పాలని ఆరు గంటలపాటు దర్నా నిర్వహించారు. కమీషనర్ స్పందించకపోవడంతో ప్రధాన రహదారిలో బైటాయించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, సిపిఐ నాయకులు, వ్యాపారులకు మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగా విదుల్లో చేరిన కమీషనర్ తన మార్కును ప్రదర్శించుకునేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడ్డాడని, ప్రత్యామ్నయం ఏర్పాటు విషయంలో జిల్లా కలెక్టర్తో సంప్రదింపులు జరుపుతున్న క్రమంలో కమీషనర్ ఒంటెందు పోకడలతో కూల్చివేతకు పాల్పడ్డాడని, కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికి దాన్ని దిక్కరించి పేదల బ్రతుకులు కూల్చివేశాడన్నారు. ప్రత్యామ్నయ వ్యాపార సముదాయాల ఏర్పాటుకోసం కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయని, వాటితో నిర్మాణాలు చేపట్టకుండా కూల్చివేతకు పాల్పడి పేదలను రోడ్డుపాలు చేశాడని విమర్శించారు. మార్కెట్ లో రోజువారిగా పది లక్షలకుపైగా వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయని ముందస్తు పెట్టుబడులు పెట్టి కూరగాయలు దిగుమతి చేసుకొని వాటిని ఎక్కడ అమ్ముకోవాలే తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. జరిగిన నష్టానికి మున్సిపల్ శాఖ పూర్తి భాద్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని, స్టే ఆర్డన్ను దిక్కరించి కూల్చివేతలకు పాల్పడిన కమీషనర్పై కేసునమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, కె.జమలయ్య, కందుల భాస్కర్, భూక్య శ్రీనివాస్, కె. రత్నకుమారి, కౌన్సిలర్లు బోయిన విజయ్కుమార్, పి.సత్యనారాయణచారి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షాహీన్, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, మాతంగి లింగయ్య, లక్ష్మినారాయణ, వ్యాపారులు లక్ష్మినర్సింహారావు, రహమాన్, సజ్జు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం నాయకులు భూక్య శ్రీనివాస్, లిక్కబాలరాజు, లక్ష్మి, పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు సంఘీబావం ప్రకటించి ఆందోళనలు పాల్గొన్నారు.





# బాధితులకు అండగా ఎమ్మెల్యే వనమా

- కూరగాయల మార్కెట్ వ్యాపారులకు భరోసా
- మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి షెడ్ల నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులను మంజూరు
- నాలుగు నెలలో నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- కూరగాయల మార్కెట్ వ్యాపారుల ప్రత్యామ్నాయ షెడ్ల కొరకు భూమి పూజ

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం కూరగాయల మార్కెట్ దుకాణ సముదాయాలును మున్సిపల్ అధికారులు కూల్చివేశారు అని తెలిసి వెంటనే మున్సిపల్ ఆఫీస్‌కు వెళ్లి కూరగాయల





మార్కెట్ వ్యాపారులకు అండగా నిలబడి, మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి, కూరగాయల వ్యాపారుల సమస్యకు పరిష్కారం కనుగొని, కూరగాయల మార్కెట్లో ప్రత్యామ్నాయ షెడ్లు నిర్మాణానికి భూమి పూజ చేసి, కూరగాయల మార్కెట్ వ్యాపారులకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అండగా నిలిచారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ వ్యాపారులకు ఏ కష్టం వచ్చినా తన కడుపులో పెట్టి చూసుకుంటానని, నేను మాటలు మనిషిని కాదని, చేతల మనిషినని, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు, పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారి కోసం ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంట మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ల, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, కూరగాయల మార్కెట్ వ్యాపారులు పాల్గొన్నారు.



# మహనీయురాలు సావిత్రి భాయి పూలే

- మహిళా విద్యావ్యాప్తికి చేసిన త్యాగం చిరస్మరణీయం
- మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వరరావు
- సావిత్రిభాయి పూలే అవార్డు గ్రహిత కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా 192వ పూలే జయంతి వేడుకలు



**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రి భాయి పూలే అని, మహిళా విద్యావ్యాప్తికి చేసిన త్యాగం చిరస్మరణీయమని, మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వరరావు అన్నారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం (ఆర్ కృష్ణయ్య సంఘం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీ పరిధిలో జాతీయ బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, సావిత్రిభాయి పూలే అవార్డు గ్రహిత, ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ అధ్యక్షతన ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రెడ్డి మల్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు వందలాదిమంది మహిళలు విద్యార్థిని విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డిమల్ల మాట్లాడుతూ మహిళా విద్యా వ్యాప్తికి మూఢనమ్మకాలు మొదలగు ఆచారాలను రూపుమాపి అణగారిన బడుగు బలహీన వర్గాల వెనుకబడిన తరగతుల పేదల మహిళల విద్యపై ఆ రోజుల్లోనే సొంత డబ్బులతో భర్త జ్యోతి బాపూలే సహకారంతో పాఠశాలలు నెలకొల్పారని తెలిపారు. ఈ పాఠశాలకు అనుబంధంగా వసతి గృహాలు ఏర్పాటు చేసి మహిళా విద్యావ్యాప్తికి ప్రచారం చేసి మహిళలు చదువులో ముందుండి అన్ని రంగాల్లో రాణించాలని, మహిళా విద్య వ్యాప్తికి కంకణం కట్టుకున్న సావిత్రిబాయి పూలే ఆశయాలను లక్ష్యాలను సిద్ధాంతాలను మనం ముందుకు తీసుకుపోవాలని పేర్కొన్నారు. ఆమె ఆనాడు వేసిన విద్యాబీజాలే ఈరోజు బీసీ గురుకులాలని, బలహీన వర్గాలకు



విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సంస్కృతిక రంగాలలో దానికి విద్య ఒక్కటే అని చాటి చెప్పిన సావిత్రిబాయి పూలే చేసిన సేవలను మరవలేవని కొనియాడారు. ఈ సందర్భంగా పూలే ఆశయాలు, ఉన్న లక్ష్యాలను, సిద్ధాంతాలను మనం ముందుకు తీసుకుపోయినప్పుడే మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని స్లాగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు కొల్లు పద్మ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ బీసీ నాయకులు పితాని సత్యనారాయణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కవి, రచయిత, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు తూముల శ్రీనివాస్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మెట్టెల సైదు బాబు, శ్రీనగర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాదా శ్రీరాములు, పుష్ప, అంజలి, మనీ, మల్లమ్మ, కౌసల్య, పద్మ, చిట్టెమ్మ, రాధక, సరోజ, శ్రీవల్లి, ప్రత్యక్ష తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఫలించిన సిపిఐ పోరాటం

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

కూరగాయల వ్యాపార సముదాయాలను అర్ధరాత్రి కూల్చివేసి చిరువ్యాపారులను రోడ్డు పాలుచేయడంపై సిపిఐ నిర్వహించిన పోరాటం ఫలించించి. కూల్చివేతలు నిరసనగా కొత్తగూడెం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం, మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోఖో చేపట్టారు. ఆందోలపై స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు కూల్చివేత ప్రాంతంలోని తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేసుకునేందుకు అంగీకరించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి రూ.నాలుగు కోట్ల నిధులు మంజూరైనప్పటికీ శంకుస్థాపనకు జాప్యం జరుగుతుండటంతో ఆందోళన ఫలితంగా యుద్ధ ప్రాతిపదికన మంగళవారం స్థానిక ఎమ్మెల్యేతో అధికారులు శంకుస్థాపన చేయించారు. మూడు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకు నాయకత్వం వహించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషాను పూలమాలలతో చిరువ్యాపారులు సత్కరించారు.



## శ్రీ ప్రతిభలో ఘనంగా సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణ పరిధిలోని శ్రీ ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కాలేజీ యందు భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు కాలేజీ ప్రిన్సిపాల్ జి.రవికుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా సామాజిక కార్యకర్త, పట్టణ ప్రముఖ యోగా గురువు గుమలాపురం సత్యనారా యణ పాల్గొని సావిత్రి బాయి పూలే బహుజనుల విద్యాప్రదాత అని, మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభి వృద్ధికి నిరంతరం కృషి చేసిన మహెూన్నత మాతృమూర్తి అని తెలియ జేసినారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు ఆపండి మీ కపట నాటకాలు..

- మీకు తెలియకుండానే కూల్చివేతలు జరిగాయంటే నమ్మలా ?
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం పట్టణం లోని రైతు బజార్ వర్తకులు దశాబ్దాలుగా ఆ ప్రాంతాన్ని నమ్ముకుని కూర గాయలు అమ్ముకుని జీవిస్తున్నారని అటువం టిది కనీస సమాచారం లేకుండా మున్సిపల్ అధికారులు అర్ధరాత్రి షెడ్లు కూల్చి వేయడం దుర్మార్గమని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు.. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాత్ర లేకుండా సంబంధిత అధికారులు ఏలా కూల్చుతారని అనుమానం వ్యక్తం చేశారు... ఆయనకు తెలిసే ఈ తతంగం నడిపించారని తీరా అంతా అయిపోయాక మళ్ళీ తానే ఓదార్పు యాత్ర మొదలు పెట్టారని విమర్శించారు.. వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేసేందుకు అవసరమైన ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు మళ్లీ తానే వ్యాపారస్తులతో కలిసి పురపాలక కార్యాలయం ఎదుట ధర్నా నిరసన, ప్రదర్శన పేరుతో కపట నాటకాలు ఆడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..ఆయనకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే అదే ప్రదేశంలో నిర్మాణాలు చేపట్టి స్థానిక కూరగాయల వ్యాపారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు..

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలకు నెలనెలా జీతాలు..
- గిరిజన కార్మికులు రెండు సంవత్సరాలుగా పస్తులు
- సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి
- ఔట్సోర్సింగ్ కార్మికుల బకాయి వేతనాలను విడుదల చేయాలని నిరవధిక సమ్మె
- ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలకు, ఐఏఎస్, ఐపీఎస్ సహా ప్రభుత్వ ఉద్యోగులకు నెల నెల లక్షల రూపాయలు వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా గిరిజన కార్మికులకు వేతనాలు చెల్లించ కుండా పస్తులు ఉంచటం ఎంతవరకు న్యాయమని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పీఎంహెచ్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ యందు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల బకాయి వేతనాలను విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెను బ్రహ్మాచారి ప్రారంభించి మాట్లాడారు. గిరిజన కార్మికుల పట్ల వారి శ్రమ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమ శాఖకు ఏ మాత్రం కూడా గౌరవం లేదని విమర్శించారు. రెండు సంవత్సరాలుగా వేతనాలు అందక, అప్పులు పుట్టక కుటుంబాలు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న రెండు సంవత్సరాల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మంత్రులు ఎమ్మెల్యేలు అవుట్సోర్సింగ్ కార్మిక కంటే ధనవంతుల అని ప్రశ్నించారు. వందల కోట్ల రూపాయల ఆస్తులు కలిగిన ప్రజాప్రతినిధులకు నెల నెల మొదటి తారీకు ని జీతం ఇస్తున్న ప్రభుత్వం లక్షల మంది విద్యార్థులకు అన్నలు ఉండి




పెడుతున్న హాస్టల్ వర్కర్లకు జీతాలు ఇవ్వకుండా వేధించడం అన్యాయమని పేర్కొన్నారు. గిరిజన కార్మికుల సమస్యలపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి ఎన్నిసార్లు వింత పత్రాలు ఇచ్చిన స్పందించటం లేదని, అటువంటి మంత్రి గిరిజన సంక్షేమాన్ని ఎలా కాపాడుతారని ప్రశ్నించారు. గిరిజన కార్మికులు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి చులకనగా ఉందని



విమర్శించారు జీతాలు లేకుండా ప్రభుత్వం కార్మికులు చేత పెట్టి చాకిరి చేయిస్తుందని విమర్శించారు. ప్రతి నెల మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని పెరిగిన పిఆర్సి ప్రకారం 15000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఇస్తున్న జీతాన్ని 15000 పి.ఆర్.సి నుంచి అమలు చేయా లని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులకు ప్రభుత్వానికి ఇచ్చిన వినతి పత్రాలపై వారు సరిగా స్పందించి చర్యలు తీసుకొని కారణంగానే సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిఐటియు నేతలు తెలిపారు. బంగారు తెలం గాణ డబ్బులున్న తెలంగాణ అంటూ డబ్బాలు కొట్టుకు పోతుంది టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతి కార్మికులకి కనీస వేతనం 26,000 వాళ్ళని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు సమస్యను వివరించినప్పటికీ వారు పట్టించుకోలేదని సిఐటియు పేర్కొన్నది. ఔట్సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రెండు మూడు ఔట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు చెల్లించాలని, లేదంటే డైలీ వేజ్ కార్మికులు కూడా సమ్మె బాట పడతారని సిఐటియు హెచ్చరించింది. సిఐటియు అండతోటి సాగిస్తున్న పోరాటం విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా 400మంది డైలీ వర్కర్లు కూడా నిరవధిక సమ్మెలోకి వస్తారని హెచ్చరించారు. డైలీ వేజ్ వర్కర్లకు కూడా 8 నెలలుగా జీతాలు లేవని ఆ జీతాలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రోజుకి 16 నుంచి 18 గంటలు శ్రమ చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం చవితి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఐటీడీఏ అధికారులు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్ రైల్వే వర్కర్ల తెలిపారు. ప్రభుత్వం హెచ్డి అధికారులు యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ హీరోలాల్ మాట్లాడుతూ వేతనాలు చెల్లించేంత వరకు సమ్మె యదావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే 22నలకు సంబంధించిన హాస్టల్ వర్కర్ల ఎన్ని రోజులైనా సమ్మె చేస్తామని యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ హీరోలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాచలం పట్టణ నాయకులు నకరికంటి నాగరాజు, జి లక్ష్మీకాంత్, శీలం సత్యవతి, కనితి శారదా, శ్రీను, గుండి రాధా, జాడి లక్ష్మి, కారం లక్ష్మి, తుర్రం వెంకట్రావు, రాములు, తిరుపతమ్మ, తిరుపతయ్య తిరుపతమ్మ, సమ్మక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు

# సావిత్రి భాయి ఫూలే..

- బాలికల విద్యకు పాఠశాల స్థాపించిన గొప్ప సంఘ సంస్కర్త
- వ్యాధిగ్రస్థులకు సేవలు చేసిన గొప్ప సేవకురాలు
- నిమ్నజాతులు, మహిళలు ఎప్పటికీ మరవలేని గొప్ప వ్యక్తి
- సత్తుపల్లి ఎం.వీ.ఐ, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య
- కల్లూరు(ముత్తగూడెం) రవాణ శాఖ తనిఖీ కేంద్రం వద్ద సావిత్రీ భాయి ఫూలే 192వ జయంతి
- చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన సంగం

**శామ్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

సావిత్రీ భాయి ఫూలే మహిళల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీ భాయి ఫూలే అని సత్తుపల్లి మోటార్



వెహికల్స్ ఇన్స్పెక్టర్, టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, లయన్ సంగం వెంకట పుల్లయ్య కొనియాడారు. మంగళవారం ఉదయం కల్లూరు(ముత్తగూడెం) రవాణ శాఖ తనిఖీ కేంద్రం వద్ద సావిత్రీ భాయి ఫూలే 192వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. సావిత్రీ భాయి 1831వ సంవత్సరం జనవరి 3వ తేదీ జన్మించారు. ఆమె వయస్సు 9వ ఏట, 12 ఏళ్ల జ్యోతి రావు ఫూలేతో వివాహం జరిగిందని, అప్పటికి నిరక్షరాస్యులైనందున ఆమెకు భర్త జ్యోతి రావు విద్య నేర్పించి తొలి గురువు అయ్యారని, తదనంతరం అహ్మద్ నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ పొందిందని గుర్తు చేశారు. 1848 జనవరి 1వ తేదీన ,భర్త జ్యోతి రావుతో కలసి నిమ్న



కులాల బాలికల కోసం భారత దేశంలోనే మొట్ట మొదటి పాఠశాలను పూణెలో ప్రారంభించారని, ఆ విధంగా భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయరాలిగా సావిత్రి భాయి ఎన్నో బాధల్ని భరిస్తూ, అవమానాలను ఎదుర్కొంటూ తన జీవితకాలం బాలికల విద్య, అభివృద్ధి కోసం త్యాగం చేశారని తెలిపారు. ఆమె కృషి కేవలం స్త్రీ విద్యకే పరిమితం కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్థులకు సేవలు చేసిన గొప్ప సేవకురాలని, చివరికి భయంకరమైన ప్లేగు వ్యాధితో బాధ పడుతున్న వారికి సేవ చేస్తూనే 1897 మార్చి 10 తేదీన మరణించిందని పేర్కొన్నారు. సంస్కరణ వాది సావిత్రి భాయి ఫూలే సేవలు, త్యాగం మరువలేనివని, నిమ్నజాతుల వారు ముఖ్యంగా మహిళలు ఎప్పటికీ మరవ లేని గొప్ప వ్యక్తి అంటూ సావిత్రి భాయి ఫూలే జీవితం



ఆదర్శనీయం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర రావు, నరేష్ పాల్గొన్నారు.